భ్రమరాంబ మల్లికార్జునస్వామి కల్యాణం



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు

కూకట్‌పల్లి, మార్చి 11(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం కూకట్‌పల్లి భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో జరిగిన కల్యాణ మహోత్సవాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు, బీఆర్ఎస్ అధ్యక్షుడు సంతోష్, ప్రభాకర్, విష్ణు, చైతన్యయాదవ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

కూకట్‌పల్లి, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్‌కు చెందిన కల్పన కుటుంబం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు లబ్ధిదారుకు మంజూరైన రూ. లక్షా పదివేల ఎల్ఓసీ పత్రాన్ని మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు అందజేశారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

ఫతేనగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రజలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్‌కు చెందిన జే. కల్పన(రఘునాథ్)కు మంజూరైన రూ.1.10,000 చెక్కును ఆమె భర్తకు అందజేశారు.

మోసపోయిన విద్యార్థులకు అండగా..



వడ్డేపల్లి రాజేశ్వరరావుతో గ్రామీణ యువత

హైదర్‌నగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): యానిమేషన్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఓ ప్రైవేటు కోచింగ్ సెంటర్‌ను నమ్మి మోసపోయిన గ్రామీణ ప్రాంత యువత గత నెల 22న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. దీంతో ఆయన కోచింగ్ సెంటర్ యాజమాన్యంతో మాట్లాడి మంగళవారం 50 శాతం డబ్బులు తిరిగి ఇప్పించడంతో యువతకు రాజేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు భోజన వసతి కల్పించారు.

హనుమాన్ బస్తీలో సమస్యలు పరిష్కరించండి



హనుమాన్‌నగర్ బస్తీలో ఇంటింటి సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

కూకట్‌పల్లి, మార్చి 11(ఆంధ్రజ్యోతి): బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కూకట్‌పల్లి సీపీఎం మండల కార్యదర్శి శంకర్ అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్ బస్తీలో ఇంటింటి సర్వే నిర్వహించారు. పారిశుధ్యం, మంచినీటి ఎద్దడి, వీధిలైట్లు, డబుల్ బెడ్‌రూంలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, పనిచేయని బోర్లు, దోమలతో ఇబ్బందులు, ఫాగింగ్ చేయకపోవడం, డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని సీపీఎం నాయకులకు కాలనీవాసులు తెలిపారు. సమస్యల పరిష్కరం కృషి చేస్తామని కాలనీవాసులకు వారు పేర్కొన్నారు. ఈ సర్వేలో సీపీఎం నాయకులు కార్యదర్శి ధర్మారావు, రంగారెడ్డి, పోలయ్య, కృష్ణరావు, చలపతిరావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం

- భయాందోళనలో స్థానికులు

పేట్‌బషీరాబాద్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ ట్రేలు తయారు చేసే కంపెనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. జీడిమెట్ల సుభాష్‌నగర్‌లోని లిబ్రా అండ్ లియో పాలీమర్స్ కంపెనీలోని ఖాళీ ప్రదేశంలో ఉంచిన ప్లాస్టిక్ ట్రేలకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. పెద్దఎత్తున మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికులు జీడిమెట్ల పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది గంట సేపు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఈ సంఘటన జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పెచ్చులూడుతున్న భవనంలోనే విధులు

- అధ్వానంగా బాలానగర్ మండల కార్యాలయం
- బెంచీలు లేక ఎండలోనే దరఖాస్తు దారులు





మండల కార్యాలయ భవనం, శిథిలావస్థలో బయటి వైపు ఉన్న కిటికీలు, గోడలు



మండల కార్యాలయంలో పెచ్చులూడుతున్న గోడలు

బాలానగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో ఉన్న మండల కార్యాలయం దుస్థితి దయనీయంగా మారింది. మండల కార్యాలయానికి పక్కా భవనం లేకపోవడంతో 50 సంవత్సరాల క్రితం కో ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ కోసం నిర్మించిన భవనంలోకి మండల కార్యాలయాన్ని మార్చడంతో తప్పనిసరి పరిస్థితిలో అధికారులు విధులు నిర్వహించాల్సి వస్తోంది. పైకప్పు, చుట్టూ ఉన్న గోడలు పెచ్చులూడడం, వాటర్ సమస్య ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో భవనం ఉండడంతో మండల అధికారులు, సిబ్బంది మాత్రమే కాదు వివిధ పనులు, సర్టిఫికెట్ల కోసం వచ్చే దరఖాస్తు దారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. మండల కార్యాలయం పరిస్థితి ఇలా ఉంటే ముఖ్యమైన డాక్యుమెంట్లను ఎలా కాపాడగలుగుతారని దరఖాస్తు దారులు అంటున్నారు. అధికారుల కోసం వెళ్తే కూర్చోడానికి కనీసం కుర్చీలు కూడా లేవు. దీంతో ప్రజలు మండల కార్యాలయం ముందే ఎండలో నిల్చోవాల్సిన దుస్థితి ఉందని వారు వాపోతున్నారు.

కో ఆపరేటీర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ భవనంలో..

ప్రస్తుతం కో ఆపరేటీర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన స్థలంలో భవనం ఉండడంతో ఓ వైపు సీఐఈ కార్యాలయం, మరో వైపు మండల కార్యాలయం నిర్వహిస్తున్నారు. మండల కార్యాలయం చుట్టూ చెత్తాచెదారం నిండి కంపు కొడుతుండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నిత్యం వందలాది మంది వివిధ పనుల కోసం వస్తున్నప్పటికీ మండల కార్యాలయాకి పక్కా భవనం లేక పోవడం, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడంతో మండల కార్యాలయ దుస్థితి మరింత దుర్భరంగా మారింది. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం స్పందించి పక్కా భవనం నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పారిశుధ్య నిర్వహణ ఇదేనా?



కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 11(ఆంధ్రజ్యోతి): అక్కడ అందరూ చదువుకున్నవారే.. ఉద్యోగులు కూడా. పారిశుధ్య నిర్వహణ బాధ్యతలు నిర్వహించే బాస్‌లు అక్కడే ఉంటారు. ఓ ఐఏఎస్ కూడా. కానీ ఎక్కడ వేసిన చెత్తాచెదారం అక్కడే. నామ్‌కే వాస్తే డస్ట్‌బిన్‌లు, క్యాంటిన్, పార్కు ఇలా ఎక్కడ చూసినా పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా తయారైంది. ఇదెక్కడ అనుకుంటున్నారా? కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం ఉన్న మూసాపేట్ జీహెచ్ఎంసీ కార్యాలయాల పరిసర ప్రాంతాలు.



నాయీబ్రాహ్మణులకు ఈఎస్ఐ కార్డులు



ఓల్డుబోయినపల్లిలో నాయీబ్రాహ్మణులకు ఈఎస్ఐ కార్డులు అందజేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్, సంఘం సభ్యులు

ఓల్డుబోయినపల్లి, మార్చి 11(ఆంధ్రజ్యోతి): సమాజంలో నాయీబ్రాహ్మణుల సేవలు శ్లాఘనీయమని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. నాయీబ్రాహ్మలకు మంజూరైన ఈఎస్ఐ కార్డులను మంగళవారం ఓల్డుబోయినపల్లిలోని నాయీబ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు జగదీశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా నర్సింహులుతో కలిసి కార్పొరేటర్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకుడు రమేష్, ఓల్డుబోయినపల్లి డివిజన్ నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు నారాయణ, యాదగిరి, సుదర్శన్, రాజు, రమేష్, మల్లేష్, సాయిబాబ, రఘునందన్, ఆనంద్, సోను, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి కృషి'

ఓల్డుబోయినపల్లి, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ డివిజన్ ప్రజలకు సూచించారు. మంగళవారం వీవీ ఎన్‌క్లేవ్, వెస్లీ టీచర్స్ కాలనీ, సాయిదుర్గా అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీవీ ఎన్‌క్లేవ్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో చెత్తను డంప్ చేస్తూ డంపింగ్ యార్డుగా మార్చుతున్నారని కంపు భరించలేక పోతున్నామని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో శ్యాం ఆదిత్యరెడ్డి, హరీష్, రవి, రఫీక్, జీహెచ్ఎంసీ సిబ్బంది చైతన్య, మల్లేష్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా ఫణీంద్రకుమార్



సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఫణీంద్రకుమార్, శేరిసతీష్‌రెడ్డి తదితరులు

ఓల్డుబోయినపల్లి, మార్చి 11(ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మల్కాజిగిరి ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా కోకిలిగడ్డ ఫణీంద్రకుమార్ నియమితులయ్యారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు బుద్దారం మురహరి చేతుల మీదుగా ఈ నియామక పత్రం మంగళవారం అందుకున్నారు. నియామక పత్రం అందుకున్న ఆయన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరిసతీష్‌రెడ్డితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ప్రవీణ్‌కుమార్, మేకల మైఖేల్, కొమ్ముబాబురావు, గిరినాయుడు, వెంకటేశ్‌గౌడ్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

గుంతలు పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు





ఫతేనగర్ బల్కంపేట రోడ్డులో గుంతను పూడుస్తున్న రామకృష్ణ, ట్రాఫిక్ హోం గార్డు మల్లేష్

బాలానగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణతో పాటు సామాజిక స్పృహ కూడా కల్గి ఉన్నామని బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు రుజువు చేశారు. ఫతేనగర్ బల్కంపేట రోడ్డులో గుంతలు పడి ట్రాఫిక్ నిలిచి పోతుండడంతో బాలానగర్ ట్రాఫిక్ హోంగార్డు మల్లేష్, ట్రాఫిక్ మార్షల్ రామకృష్ణ రోడ్డు పక్కన ఉన్న మట్టిని తవ్వి గుంతలున్న చోట పోసి గుంతలను పూడ్చారు. ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడమే కాదు.. ప్రజల ప్రాణాల పట్ల కూడా బాధ్యతగా ఉన్న వీరిద్దరిని నెటిజన్లు సోషల్ మీడియాల్లో పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

సీఎం రేవంత్ రెడ్డితో మరో వ్యక్తికి పోలికా?



మాట్లాడుతున్న సత్యం శ్రీరంగం

బాలానగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌ను ఒంటి చేత్తో గెలిపించి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న సీఎం రేవంత్ రెడ్డిని మరో వ్యక్తితో పోల్చడం అవివేకమని కాంగ్రెస్ కూకట్‌పల్లి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. కాంగ్రెస్ తీరు నచ్చకనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని కేటీఆర్ చేసిన వాఖ్యలను ఖండించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ... అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగ అధికారంలో లేనప్పుడు మరోలా పార్టీ నాయకులను ప్రజలను గాలికివదిలేసి ఫామ్ హౌజ్‌లో పడుకునే వ్యక్తి రేవంత్‌రెడ్డి కాదని ఇలా కేసీఆర్‌కు మాత్రమే చెల్లు తుందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ లాగ రేవంత్‌రెడ్డి 60 వేల బుక్కులు చదవ లేక పోయినప్పటికి ప్రజల హృదయాలను గెలురుకున్నారని అనారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డిపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసినప్పటికీ ఏనాడు ప్రజలను వీడలేదని ప్రజల సమస్యలపై ఇంకా పోరాడుతూనే ఉన్నారని అన్నారు.

'ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి'

దుండిగల్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీలోని ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ను మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్‌తో కలిసి దుండిగల్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ సాయినథ్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 31వరకు ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేసుకునే వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీ ఇస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ కట్టేందుకు వచ్చినవారి సమస్యలను పరిష్కరించి పన్ను కట్టేవిధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మయ్య, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు ఆహ్వానం



శుభలేఖను చూస్తున్న కేసీఆర్

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుడు జనగాం సురేష్ రెడ్డి మంగళవారం మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి తన కుమారుడు పెళ్లికి ఈనెల 16న హాజరు కావాలని శుభలేఖను అందజేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావుతో కలిసి మాజీ సీఎంతోపాటు మాజీ మంత్రి కేటీఆర్‌ను తెలంగాణ భవన్‌లో కలిసి పెళ్లికి ఆహ్వానించారు. శుభలేఖను తీసుకున్న కేసీఆర్ అక్కడే చూడటం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. కేపీహెచ్‌బీ ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి కూడా కృషి చేశారని ఎమ్మెల్యే చెప్పడంతో కేసీఆర్ ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని పెళ్లికి హాజరు అవుతానని హామీ ఇచ్చినట్లు సురేష్‌రెడ్డి తెలిపారు.



- సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డిని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కూన సత్యంగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి కూన భరత్ గౌడ్ వివాహానికి రావాలని ఆహ్వాన పత్రం అందజేశారు.

- హైదర్‌నగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి)

ముగిసిన సైన్స్ ఫెయిర్



ప్రశంశా పత్రాలు అందుకున్న విద్యార్థులతో స్కూల్ హెచ్ఎం, అప్స, అక్జోనొబుల్ సంస్థ ప్రతినిదులు, టీచర్లు

ఫతేనగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): బాలానగర్ మండల పరిధి సనత్‌నగర్ మడ్‌ఫోర్డు గవర్నమెంట్ హైస్కూల్‌లో మంగళవారంతో సైన్స్ ఫెయిర్ ముగిసింది. ఈ సైన్ ఫెయిర్‌లో సేమారు 30 మంది విద్యార్థులు పాల్గొని తమ మేధా సంపత్తితో పలు సాంకేతిత నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. అత్యుత్త సాంకేతిక నమూనాలను తయారు చేసిన విద్యార్థులకు అప్సా, అక్జోనోబుల్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ప్రశంశా పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం సుప్రధ, గణేష్, శ్రీలత, అప్సా, అక్జోనోబుల్ సంస్థ ప్రతినిధులు బుగ్గయ్య, మల్లుకు లలిత పాల్గొన్నారు.

ఇది ధర్మంపై జరిగిన దాడి



మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

బాలానగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ చుట్టుపక్కల పదుల సంఖ్యలో దేవాలయాల మీద జరుగుతున్న దాడిని సైకోలు, సాడిస్టులు, దొంగలు చేసినట్టుగా ప్రభుత్వం చిత్రీకరించే ప్రయత్నం చేస్తోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ రామలింగేశ్వర ఆలయంలో జరిగిన చోరీ విషయం పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకొని మంగళవారం రాత్రి హుటాహుటీన ఆలయానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మొదట ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహించి ఆలయంలో జరిగిన దొంగతనంపై ఆరా తీశారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. గతంలో ముత్యాలమ్మ ఆలయం మీద జరిగిన దాడి లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆ హామీని నిలుపు కోవడంలో పూర్తిగా విఫలమయ్యాందన్నా రు. గాంధీనగర్ రామలింగేశ్వర ఆలయంలో రాత్రి 3.20గంటల సమయంలో హమీద్, ఖాజా అనే దుండగులు ఆలయ తలుపులు విరగొట్టి శివలింగం మీద చెప్పులు పెట్టి లింగంపైకి ఎక్కి అపవిత్రం చేసి ఆలయంలోని వస్తువుల ను దొంగిలించారని అన్నారు. ఈ దాడిని ధర్మం మీద జరిగిన దాడిగా పరిగణించి నిరసించడానికి హిందూ సమాజమంతా కదలి వస్తే పోలీసులు వారి ఈడ్చుకెళ్లడం సరికాదన్నారు. కట్టడి చేయాల్సింది హిందువులను కాదని, ఆలయాల పవిత్రకు భంగం కల్గిస్తున్న దుర్మార్గులనని పోలీసులను హెచ్చరించారు. ఇది ఒక పోలీస్ స్టేషన్‌కో సీఐకో, ఏసీపీకో పరిమితమైన అంశం కాదని, ఈ అంశం హిందువుల మనోభావాలను, హిందూ ధర్మాన్ని, హిందువుల ఆలయాలను కాపాడే కర్తవ్యంగా ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. హిందు సమాజ సహనాన్ని, సత్తువను పరీక్షించే ప్రయత్నం చేస్తే తీవ్ర ప్రతిఘటనలు ఎదుర్కోవాల్సి వస్తోందని హెచ్చరించారు.

హిందువుల మనోభావాలను దెబ్బతిసే వ్యక్తులను శిక్షించాలి



కూకట్‌పల్లి బీజేపీనాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు



జగదీర్‌గుట్ట పోలీస్‌స్టేషన్ వద్ద బీజేపీ నాయకులు

హైదర్‌నగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట గాంధీనగర్‌లోని శివాలయంలో దొంగల ముసుగులో ఉన్న కొంతమంది తీవ్రవాదులు స్వామివారి ఆభరణాలు దొంగిలించడం జరిగింది. దీనిపై నిరసన తెలుపనీయకుండా పోలీసులు అక్రమ అరెస్టులు చేశారని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేపీహెచ్‌బీ 114డివిజన్ నాయకులు ప్రీతంరెడ్డి, స్టేట్ ఆఫీస్ సెక్రటరీ సుధా రవి, డివిజన్ జనరల్ సెక్రటరీ వరలక్ష్మి, నాయకులు హుస్సైన్, శ్రీనివాస్‌రెడ్డి కుమార్, నాగలక్ష్మి, బీజేపీ నాయకులు, కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేసి కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

- గాంధీనగర్‌లో సోమవారం శివాలయంపై దాడి ఘటనలో నిరసన వ్యక్తం చేయడానికి వెళ్తున్న బీజేపీ నాయకులు కుమార్ యాదవ్, రమేష్, మహేందర్, సంతోష ముదిరాజ్, వెంకటేష్‌ను జగదీర్‌గుట్ట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారు పోలీస్‌స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు వంశీరెడ్డి, రేషన్‌రాజు, తిమ్మయ్య, లక్ష్మణ్, సందీప్, నరేష్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: హిందువుల మనోభావాలు దెబ్బతినేలా దేవాలయాల్లో దొంగతనాలు.. దేవుళ్లను అవమానించేలా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ నాయకులు కూకట్‌పల్లి శివాలయం వద్ద ధర్న చేపట్టారు. మంగళవారం కూకట్‌పల్లి శివాలంయం వద్ద బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ఒక వర్గానికి చెందినవారు పదేపదే దేవాలయాలపై దాడులు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మెతకవైఖరి ప్రదర్శిస్తోందని వారు మండిపడ్డారు. హిందువులపై దాడులు జరుగకుండా ఆపాలనీ, శివాలయఘటనలో దొరికిన దొంగలను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి పోలీసులు వారిని స్టేషన్‌కు తరలించారు. బీజేపీ నాయకులు సతీష్, శ్రీనివాస్‌గౌడ్, జయశంకర్‌గౌడ్, చందు రంగంపేట సతీష్, జస్వంత్, నరేశ్, చిన్న, శ్యామ్‌కిరణ్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

- గాంధీనగర్ శివాలయంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహెందర్ అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.



సనాతన ధర్మంపై దాడి జరిగితే ఊరుకుంటామా? అడ్డుకోవడానికి వెళ్లిన హిందూ సంఘాల ప్రతినిధులను పోలీసులు స్టేషన్‌కు తరలించారని కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. ఆలయంలోకి చొరబడిన వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా హిందూ ధర్మం కోసం పోరాడేవారిపై ప్రతాపం చూపించిన పోలీస్‌ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

- కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 11 (ఆంధ్రజ్యోతి)



సమావేశంలో మాట్లాడుతున్న ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి

ఎల్‌ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి

చందానగర్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ఎల్‌ఆర్ఎస్‌ను ప్రజలు ఉపయోగించుకొని లబ్ధిపొందాలని చందానగర్ సర్కిల్-21 ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి అన్నారు. ఎల్‌ఆర్ఎస్ పథకంపై మంగళవారం సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చందానగర్ సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు ఎన్ని ఎల్‌ఆర్ఎస్ ఫైళ్ల పరిష్కారమయ్యాయని, ఎన్ని కావాల్సినవి ఉన్నాయి, ఎందుకు అలస్యం జరుగుతోంది అనే విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గడువులోపు సర్కి ల్ పరిధిలోని ఉన్న ఎల్‌ఆర్ఎస్ ఫైళ్లను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. క్రమబద్ధీకరణ గడువులోపు చేసుకుంటే 25 శాతం ఫీజు మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కమిషనర్ సూచించారు. ప్రతీ ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుదారునికి పదేపదే ఫోన్లు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగిరెడ్డి, టీపీఎస్‌లు శ్రీనివాస్‌రెడ్డి, రాకేష్, న్యాక్ ఇంజనీర్లు, కంప్యూటర్స్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

పన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడండి: డీసీ

సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ (డీసీ) పి.మోహన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదాయ పన్ను వసూలుపై రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ, ఆదాయపు పన్నును గడువులోపు వసూలు చేసి సర్కిల్‌కు మంచి పేరు తీసుకురావాలని, పన్ను ఎగవేతదారులకు నోటీసులు ఇవ్వాలని డీసీ ఆదేశించారు. ఆన్‌లైన్ ద్వారా ఎక్కువ పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్చి చివరినాటికి 100 శాతం వసూళ్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ, సూపరింటెండెంట్లు విజయ్, కృష్ణ, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్లు కలెక్టర్లు పాల్గొన్నారు.



హోమంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా వైనతేయ హోమం

భెల్‌కాలనీ, మార్చి11 (ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న మహాలక్ష్మి హోమంలో భాగంగా మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. వేదపారాయణం, 108 సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం, మహాలక్ష్మి కుంభస్థాపన, ధ్వజారోహణ, అగ్నిప్రతిష్ఠ, వైనతేయ హోమం, వేదశాస్త్ర దివ్యప్రబంధ విజ్ఞాపన హోమాన్ని వేదపండిదులు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం విష్ణుసహస్రనామ పారాయణం, సూక్తార్చన, మహాలక్ష్మి హోమం, భగవత్ ప్రార్థన తదితర విశేష పూజలు శాస్త్రోత్తంగా జరిగాయి. దేవస్థాన ప్రధాన అర్చకుడు భార్గవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ఆలయ కార్యవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

కామాక్షి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని విరాట్‌విశ్వకర్మ ఆలయంలో గల కామాక్షి దేవి అంతరాలయంలో జరుగుతున్న పుష్కర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిత్యపూజలు, అమ్మవారికి విశేష అభిషేకాలు జరిగాయి. ఉదయం సుప్రభాత సేవ, స్వస్తి పారాయణం, చక్రసవావరణ అర్చన, సహస్ర కుంభాభిషేకం, చండీహోమం జరిగాయి. సాయంత్రం వీరబ్రహ్మేంద్రస్వామి గురుమండల పూజ, అష్టాదశ శక్తిపీఠం అర్చన, విశేష హోమాలు జరిగాయి. దేవాలయ కమిటీ సభ్యులు మాయబ్రహ్మం, దేవేంద్రాచారి, కేవీ ప్రసాద్, పాండుచారి, రాములు, భాస్కర్, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మియాపూర్ బీకేఎన్‌క్లేవ్‌లోని పద్మావతి ఆండాళ్ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు



చందానగర్‌లో మాట్లాడుతున్న జనసేన నాయకులు

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి: జనసేన

చందానగర్, మార్చి11 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేన ఆధ్వర్యంలో 'నమస్తే శేరిలింగంపల్లి' అనే కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్తున్నామని ఆ పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ మాధవరెడ్డి తెలిపారు. 'నమస్తే శేరిలింగంపల్లి'లో భాగంగా మంగళవారం చందానగర్‌లో పాదయాత్ర చేపట్టారు. చందానగర్ సర్కిల్ కార్యాలయ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారాయని, కొద్ది దూరంలోనే ఉన్న శాంతినగర్ పార్కు పిచ్చిమొక్కలు, ఆకులతో అపరిశుభ్రంగా మారిందని అన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మంజీరా పైప్‌లైన్ రోడ్డు అధ్వానంగా ఉందని, వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, అరుణ్‌కుమార్, హరినాయక్, రాజేష్, కనకయ్యనాయుడు, వెంకట్రావు, భూలోకరావు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం

పేట్‌బషీరాబాద్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ ట్రేలు తయారు చేసే కంపెనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. జీడిమెట్ల సుభాష్‌నగర్‌లోని లిబ్రా అండ్ లియో పాలీమర్స్ కంపెనీలోని ఖాళీ ప్రదేశంలో ఉంచిన ప్లాస్టిక్ ట్రేలకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. పెద్దఎత్తున మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికులు జీడిమెట్ల పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది గంట సేపు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఈ సంఘటన జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఐటీ జోన్‌లో పెరుగుతున్న ట్రాఫికర్

ఫలించని నియంత్రణ చర్యలు

ఈ ప్రాంతంలో రోజూ 10 లక్షలకు పైగా వాహనాల రాకపోకలు



మియాపూర్‌లో ట్రాఫిక్ సమస్యతో బారులు తీరిన వాహనాలు

ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించినా తగ్గని ట్రాఫిక్ సమస్య

మియాపూర్, మార్చి11 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యకు అనుగుణంగా రోడ్లను విస్తరించకపోవడంతో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోంది. ప్రధానంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ జోన్‌తో పాటు సరిహద్దులు పారిశ్రామిక వాడ ఉండటంతో ఈ ప్రాంతంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంది. ఒకప్పుడు ప్రధాన రహదారులకే పరిమితమైన ట్రాఫిక్... ప్రస్తుతం అంతర్గత రహదారుల్లోనూ జనానికి వణుకుపుట్టిస్తోంది. ప్రతి చౌరస్తాలో రెడ్ సిగ్నల్ పడి గ్రీన్ సిగ్నల్‌లోకి మారే 60 నుంచి 180 సెకన్ల కాల వ్యవధిలోనే కిలో మీటర్ నుంచి మూడు కిలో మీటర్ల మేర వందలాది వాహనాలు స్తంభించి పోతున్నాయి.

ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితం శూన్యం

రోజూ ఐటీ జోన్ మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాలకు, మియాపూర్, పటాన్‌చెరు, లింగంపల్లి, చందానగర్, కొండాపూర్ నుంచి వెళ్లే వాహనాల సంఖ్య 10 లక్షలకు పైగానే ఉంటుందని ట్రాఫిక్ ఉన్నతాధికారులు చెప్తున్నారు. పదేళ్లలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ట్రాఫిక్ అధికారులతో పాటు ప్రభుత్వం నియోకవర్గంలోని రోడ్లను విస్తరించారు. దానికితోడు ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి ఫ్లైఓవర్లు నిర్మించారు. కొండాపూర్, బొటానికల్ గార్డెన్, హైటెక్‌సిటీ, రాయదుర్గం, అయ్యప్పసొసైటీ సైబర్‌టవర్ ప్రాంతాల్లో కొంతవరకు ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించిందనుకున్నారు. పలు కూడళ్లలో ఫ్రీలెఫ్ట్ అమలు చేయడంతో పాటు రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు, అధునాతన ట్రాఫిక్ సిగ్నళ్ల ఏర్పాటు వంటివి చేశారు. అయినప్పటికీ మియాపూర్ ఆల్విన్, బొల్లారం, హఫీజ్‌పేట, కొత్తగూడ ఏఎంబీ మాల్, గచ్చిబౌలి చౌరస్తా, ట్రిపుల్‌ఐటీ, నల్లగండ్ల ఫ్లైఓవర్, మాదాపూర్ అయ్యప్పసొసైటీ, ఖాజాగూడ, ఎన్టీఆర్‌నగర్‌లో తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. ఈ రోడ్లపై చిన్నపాటి ప్రమాదం జరిగినా, అనుకోకుండా వాహనాలు ఆగిపోయినా కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోతున్నది. హైటెక్‌సిటీ మాదాపూర్, రాయదుర్గంలో ప్రతి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 100 మంది చొప్పున, లింగంపల్లి, మియాపూర్, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో దాదాపు 64 మంది సిబ్బందిని ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడం లేదు.

సమస్యకు ప్రధాన కారణాలివీ..

- హైటెక్‌సిటీ పరిధిలోని ఐదు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న చౌరస్తాల్లో సాఫీగా సాగేందుకు ఫ్రీలెఫ్ట్‌ను అమలు చేస్తున్నా వాహనదారులు పాటించకపోవడంతో సమస్య ఏర్పడుతోంది.
- ఇనార్బిట్ మాల్, అయ్యప్పసొసైటీ, లింగంపల్లి, మియాపూర్ సంత, చందానగర్, గచ్చిబౌలి, రాయదుర్గం, మాదాపూర్, కొండాపూర్ ప్రాంతాల్లో చిరు వ్యాపారుల ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించినప్పటికీ మళ్లీ రోడ్లను ఆక్రమించి వ్యాపారులు చేస్తున్నారు. కొనుగోలుదారులు రోడ్లపై నిలిపి వేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది.
- ప్రతి వీకెండ్‌లో ఏఎంబీ మాల్, బొటానికల్ గార్డెన్ ప్రధాన రహదారిలో ఆటోలు, ఫుట్‌పాత్ వ్యాపారుల కారణంగా గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోంది. గచ్చిబౌలి వద్ద ఫ్లైఓవర్ పనులు నత్తనడకన సాగడం వల్ల కూడా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.
- మాదాపూర్ ప్రధాన రహదారి, అయ్యప్పసొసైటీ, శిల్పారామం, హైటెక్స్, కొండాపూర్, కొత్తగూడ, ట్రిపుల్‌ఐటీ, నల్లగండ్ల, తారానగర్, చందానగర్, మియాపూర్ ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న వ్యాపార వాణిజ్య సముదాయాలకు పార్కింగ్‌కు సదుపాయం లేకపోవడంతో కొనుగులు దారులు రోడ్లపైనే తమ వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల రోడ్లు కుంచించుపోయి తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.
- పాదచారులు రోడ్డు దాటేందుకు ఉద్దేశించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జీలను సరైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయకపోవడం వల్ల అవి నిరుపయోగం మారాయి. దీప్తిశ్రీనగర్, గంగారం, చందానగర్ బస్టాప్‌ల వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలను ఏర్పాటు చేయపోవడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు దాటే సమయంలో వారు వాహనాలకు అడ్డు రావడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.
- బీహెచ్ఈఎల్ చౌరస్తా, మదీనగూడ, మంజీరా పైప్‌లైన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో నత్తనడకన జరుగుతున్న పనుల కారణంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.
- ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను బస్టాప్‌లో కాకుండా రోడ్లపై నిలపడం వల్ల కూడా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.
- ట్రాఫిక్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు కలిసి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలి



ట్రాఫిక్ సమస్యకు కారణాలను అధికారులు గుర్తించినప్పటికీ వాటిని అధిగమించడంలో విఫలమౌతున్నారు. ట్రాఫిక్ సమస్యపై వాహనదారులకు అవగాహన కల్పించి, నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలి. ప్రధాన రహదారులకు సమాంతర, లింకు రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించాలి.
- వాసు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, దీప్తిశ్రీనగర్

చర్యలు తీసుకుంటున్నాం..



జనాభా పెరుగుదలతో పాటు వాహనాల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణకు ఉన్నతాధికారులు అనేక అంశాలపై దృష్టి సారిస్తున్నారు. అక్రమ పార్కింగ్‌లు, ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్నాం. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ఐటీ జోన్, పారిశ్రామిక వాడలకు కేంద్ర బిందువుగా ఈ ప్రాంతం ఉండటంతోనే ట్రాఫిక్ సమస్యకు కారణమౌతోంది. - ప్రశాంత్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, మియాపూర్

దుర్గంచెరువులో మురుగు చేరకుండా చర్యలు

●అధికారులను ఆదేశించిన జీహెచ్ఎంసీ కమిషనర్

గచ్చిబౌలి, మార్చి11 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని దుర్గంచెరువును స్వచ్ఛమైన నీటితో కళకళలాడేలా తీర్చిదిద్దాలని బల్దియా కమిషనర్ ఇలంబరిది ఆదేశించారు. చెరువులోకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకొని వర్షపునీరు మాత్రమే వచ్చేలా పూర్తిస్థాయిలో చెరువును అభివృద్ధి చేయాలన్నారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, జలమండలి ఎస్ఎన్‌డీపీ విభాగాల అధికారులతో కలిసి మంగళవారం ఆయన దుర్గం చెరువును పరిశీలించారు. జలమండలి చేపట్టనున్న మురుగునీటి డైవర్షన్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఎస్ఎన్‌డీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న వరదనీటి కాల్వ పనుల పురోగతిని జీహెచ్ఎంసీ కమిషనర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పటిష్టమైన డ్రైనేజీ నిర్మాణానికి సమర్థవంతంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నగర ప్రజలకు ఆహ్లాదం అందించేలా దుర్గం చెరువు పరిసరాలను తీర్చిదిద్దాలని అన్నారు. పనులు సక్రమంగా జరిగేలా అధికారులు చూడాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



దుర్గంచెరువు మ్యాప్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ ఇలంబరిది, జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి

సత్ఫలితాలిస్తోన్న 'స్పార్క్‌లింగ్ సైబరాబాద్'

●ఇనార్బిట్‌మాల్స్ యాజమాన్యం వెల్లడి

రాయదుర్గం,మార్చి11(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్‌లో వ్యర్థాలను తగ్గించే దిశగా నిర్మాణ్ ఎన్‌జీఓ భాగస్వామ్యంతో జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి మద్దతుతో ఇనార్బిట్‌మాల్స్ ప్రారంభించిన 'స్పార్క్‌లింగ్ సైబరాబాద్' కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోంది. ఇనార్బిట్‌మాల్స్ సీఎస్ఆర్ పర్యావరణ కార్యక్రమంలో భాగంగా ఆరు ఆటోమేటిక్ ఎలక్ట్రిక్ లిట్టర్ పికప్ యంత్రాలను ప్రవేశపెట్టింది. నెల రోజుల వ్యవధిలోనే ఈ యంత్రాలు ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగిత వ్యర్థాలు 24 వేల లీటర్ల పొడిచెత్తను తొలగించినట్లు ఇనార్బిట్ మాల్స్ యాజమాన్యం తెలిపింది. కొండాపూర్ బొటానికల్‌గార్డెన్, మాదాపూర్ ఇనార్బిట్‌మాల్, దుర్గంచెరువు పార్కు, హైటెక్‌సిటీ, శిల్పారామం, గచ్చిబౌలి డీఎల్ఎఫ్, రాయదుర్గం మెట్రోస్టేషన్ ప్రాంతాల్లో వారంలో ఆరు రోజులు పని చేసే ఈ యంత్రాలు పార్కులు, టెక్‌హబ్‌లు, ప్రజా స్థలాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకంగా పని చేస్తున్నాయని ఆ సంస్థ వెల్లడించింది.



చెత్తను సేకరిస్తున్న యంత్రం

టీఎన్‌జీఓ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

రాయదుర్గం, మార్చి11(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టీఎన్‌జీఓ కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కాలనీలో పర్యటించారు. పార్కును సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న యూజీడీ నిర్మాణ పనులతో పాటు నీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్య సమస్యలను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలోని సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం నరేందర్‌రెడ్డి, డీఈ విశాలాక్షి, జీహెచ్ఎంసీ అధికారులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



టీఎన్‌జీఓ కాలనీలోని పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

పేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్: ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్,మార్చి11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆపన్న హస్తంగా మారిందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ మార్తాండ్‌నగర్‌కు చెందిన వెంకట శివారెడ్డి, వివేకానందనగర్ మాధవరం కాలనీ చెందిన వీవీ శ్రీధర్ అనారోగ్యానికి గురి కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా, ఒక్కొక్కరికి రూ.60 వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే గాంధీ లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌చౌదరి, కాశినాథ్‌యాదవ్, తిరుపతి, ఉమాదేవి పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి

హైదర్‌నగర్ : మాదాపూర్ డివిజన్ నవభారత్‌నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు మంగళవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలిస్తానని చెప్పారు. కాలనీలోని సమస్యలను పరిష్కరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, నవభారత్‌నగర్ కాలనీ వాసులు సాదిక్, కలీల్, గిరీష్, తేజ్‌రెడ్డి, ఎండీ సలీం, అఫ్రోజ్, ఉమాదేవి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



దొంగతో పాటు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను మీడియాకు చూపిస్తున్న పోలీసులు

ద్విచక్ర వాహన దొంగల అరెస్టు

● ఆరు బైకులు స్వాధీనం

●యువకుడితో పాటు ఇద్దరు బాలురికి రిమాండ్

మియాపూర్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న యువకుడితో పాటు ఇద్దరు బాలురును మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం... నిజాంపేట బండారు లేఅవుట్‌కు చెందిన హిమాన్షు, ఇదే ప్రాంతానికి చెందిన ఇద్దరు బాలురుతో కలిసి బైక్ చోరీలకు పాల్పడుతున్నాడు. ఇదే క్రమంలో వీరు మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాధవనగర్ కాలనీలో నర్సింహగౌడ్ ఇంటి ముందు పార్కు చేసిన రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనాన్ని దొంగిలించారు. పార్కు చేసిన వాహనం కనపించక పోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు. ఏసీపీ శ్రీనివాస్ ఆదేశాలతో సీఐ క్రాంతికుమార్ పర్యవేక్షణలో డీఐ రమేష్‌నాయుడు బృందం దర్యాప్తు ముమ్మరం చేసింది. హిమాన్షు అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించడంతో ఇద్దరు మైనర్లను కూడా అరెస్టు చేశారు. ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. వీరిపై గతంలో ఆర్‌సీ పురం, బాచుపల్లి, కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. అరెస్టుయి హోమ్‌లో కౌన్సెలింగ్ తీసుకున్న వీరు మళ్లీ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మద్యానికి బానిసైన వ్యక్తి ఆత్మహత్య

చందానగర్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసైన ఓ వ్యక్తి జీవితంపై విరక్తితో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నెహ్రూనగర్‌లో నివాసం ఉండే మేకల నవీన్(32) తాపీ మేస్త్రీ. కాలికి తీవ్ర గాయం కావడంతో కొన్ని నెలలుగా పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ క్రమంలో నవీన్ మద్యానికి బానిసయ్యాడు. తాగడానికి రోజూ మామ, సోదరుడిని డబ్బులు అడిగి తీసుకొనేవాడు. ఇలా ఉండగా, మంగళవారం 6.30 గంటల నవీన్‌ను బైక్‌పై తీసుకెళ్లేందుకు ఆమామ అతడి ఇంటికి వచ్చి తలుపు కొట్టాడు. గదిలోంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో నవీన్ సోదరుడికి మామ ఫోన్ చేసి విషయం చెప్పాడు. సోదరుడు, తల్లి వచ్చి చూడగా నవీన్ తాడుతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెంది ఉన్నాడు. చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ చోరీ కేసు.. 12 గంటల్లో ఛేదించిన పోలీసులు



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ

పేట్‌బషీరాబాద్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ఆలయంలో చోరీకి పాల్పడిన కేసులోని దొంగలను 12 గంటల్లోనే బాలానగర్ ఎస్ఓటీ, జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. ఆలయంలో దొంగిలించిన పాత్రలు స్వాధీనం చేసుకొన్న పోలీసులు దొంగలను రిమాండ్‌కు తరలించారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని డీసీపీ కార్యాలయంలో డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ హన్మంత్‌రావు నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వివరించారు. ఏ-1గా లంగర్‌హౌస్ నివాసితుడు, ఏ-2 టోలిచౌకి నివాసితుడు. వీరిద్దరూ టోలీచౌకి నుంచి ర్యాపిడో ఆటోలో గాంధీనగర్‌కు వచ్చారు. వీరు గంజాయికి బానిసలు కావడంతో ఆ మత్తులో గాంధీనగర్‌లోని శ్రీరామలింగేశ్వర ఆంజనేయస్వామి దేవాలయం ప్రహరీ దూకి లోపలికి ప్రవేశించారు. అనంతరం తాళం పగలగొట్టి రూ.95వేల విలువ చేసే నాగపడిగ, హారతి పళ్లెం, అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహం, నీటిధార పాత్ర, పూజ సామగ్రిని దొంగిలించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ జీడిమెట్ల పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసుకొన్న పోలీసులు అత్యాధునిక టెక్నాలజీతో పలు ప్రాంతాల్లో 70 సీసీ కెమెరాలను శోధించి వారిని టోలీచౌక్ వద్ద పట్టుకొన్నారు. తమదైన శైలిలో విచారించగా నేరాన్ని అంగీకరించారు. దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకొన్నారు. ఏ-1 నిందితుడిపై గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో రెండు హత్య కేసులు ఉన్నాయని డీసీపీ తెలిపారు.


బాధిత కుటుంబానికి ఎల్ఓసీ పత్రాలు అందజేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

సీఎం సహాయనిధి పేదలకు వరం

నిజాంపేట్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం అని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం బాచుపల్లి రెండవ డివిజన్‌లోని వీరస్వామి గత కొంత కాలంగా అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని ప్రగతినగర్ అధ్యక్షుడు సురగాని వీరబాబు హన్మంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన రాష్ట్రమంత్రి శ్రీధర్‌బాబు ద్వారా బాధితునికి నాలుగు లక్షల రూపాయలను బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, గణేష్, పద్మారావు, ప్రశాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

షాపూర్‌నగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణనగర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ దారం శివప్రసాద్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు హేమలతారెడ్డి, సుమలత, టాక్ లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.


చెక్కును బాధిత కుటుంబానికి అందజేస్తున్న కార్పొరేటర్

అంతర్గత రహదారుల్లో ట్రాఫిక్ సమస్య

ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు


చింతల్ ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని హోటల్ ముందు పార్కింగ్ చేయడంతో నిలిచిన రాకపోకలు

కుత్బుల్లాపూర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలోని అంతర్గత రహదారుల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాలుస్తోంది. అసలే ఇరుకైన రోడ్లు, ఆపై రోడ్లపై పార్కింగ్ చేస్తుండటంతో రాకపోకలకు అంత రాయం ఏర్పడుతోంది. రోడ్లకు వక్కనున్న స్థాల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి సెట్‌బ్యాక్‌లు వదలకుండా భవనాలను నిర్మించడం, సెల్లార్లు నిర్మించి వ్యాపారస్తులకు అద్దెకు ఇవ్వడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమవుతోంది. దుకాణాల వద్ద వస్తువులను కొనుగోలు చేసేందుకు వచ్చే వాహనదారులు రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. వెరసి ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ప్రధానంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో విద్యాసంస్థల బస్సులతో పాటు ఉద్యోగులు, కార్మికులు, కూలీల రాకపోకలు సాగిస్తుంటారు. ఇలా రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయడంతో వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అయిదు నిమిషాల్లో గమ్యస్థానా లకు చేరుకోవాల్సిన వారు అరగంటకు పైగా సమయాన్ని కోల్పోవాల్సి వస్తుందని పలువురు తెలుపుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు కనీస నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారనే ఆరోపణలు లేకపోలేదు. చింతల్ చంద్రానగర్ లోని రోడ్ నంబర్ 2లో ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు తెలుపుతున్నారు.


ఆక్రమణలను తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారికి ఫిర్యాదు చేస్తున్న చంద్రానగర్ వాసి (ఫైల్)


ఓ దుకాణం ముందు వాహనాల పార్కింగ్

పార్కింగ్ ప్రాంతాలు

- కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని హ్యాపీ చిల్డ్రన్ ఆస్పత్రి రోడ్డులోని ఆయ్యప్ప దేవాలయం.
- రేణుకా ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని హోటళ్లు, బియ్యం దుకాణాలు, మాంసం దుకాణాలు
- కాకతీయనగర్‌లోని బంగారం దుకాణాల ముందు వాహనాలు నిలపడంతో పాటు పెట్రోల్ ముందు చిరు వ్యాపారాలకు అడ్డేకు ఇస్తున్నారు.
- శ్రీనివాసనగర్‌లోని ఏటీఎంలు, గణేష్‌నగర్ కమాన్ నుంచి శ్రీఅమ్మభగవాన్ దేవాలయం.



- గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ చంద్రానగర్ రోడ్డు నంబర్ 2లోని మాంసం దుకాణాలు, హోటళ్లతో నిత్యం ఈ సమస్య ఎదురవుతోంది.
- చంద్రానగర్‌లోని హోటళ్ల ముందు స్టాండ్‌లు ఏర్పాటు చేయడం, దుకాణాల ముందు ప్రచారం కోసం బోర్డులను ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారింది.

వరద కాలువలో భవన నిర్మాణం!

● ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

పేట్‌బషీరాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి) : ఒక చెరువులో నుంచి మరో చెరువులోకి నీరు చేరేందుకు పూర్వం పలు ప్రాంతాల్లో కట్టు, వరద కాలువలు ఉండేవి. చెరువు నిండగానే వరద కాలువల ద్వారా మరో చెరువులోకి నీరు వచ్చి చేరేది. ఇలాంటి కాలువలు కొంపల్లి తుమ్మారు చెరువు, గుండ్ల పోచంపల్లిలోని దామరకుంట తదితర చెరువుల నుంచి వచ్చిన నీరు కాలువల ద్వారా ఫాక్స్ సాగర్‌లోకి వచ్చి చేరుతుండేది. రియల్ వ్యాపారం అభివృద్ధి చెందడంతో కాలువలు కనుమరుగవుతున్నాయి. ఇప్పటికే కొంపల్లి పురపాలక సంఘంలోని బ్యాంక్ కాలనీ, ప్రెసిడెన్షియల్ కాలనీలకు ఆనుకుని ఉన్న ఫాక్స్‌సాగర్ వరద కాలువలో మట్టిని పోసి ఏకంగా ఓ భవనాన్ని నిర్మాణం చేపట్టారు. ఈ వరద కాలువ ఇరువైపులా 50 మీటర్లు వెడల్పు ఉన్న కాలువ రోజు రోజుకు కుచించుకుపోతూ 20 మీటర్లకు చేరుకుంది. రాబోయే రోజుల్లో వర్షాలు ఎక్కువగా కురిస్తే చెరువుల్లో నిండే వరద కాలువలో ప్రవహించకుండా ఇళ్లల్లోకి వచ్చి చేరే ప్రమాదం ఉందని స్థానికులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వరద కాలువ పూడ్చకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


మట్టిని పోయడంతో కుచించుకుపోయిన వరద కాలువ


వరద కాలువలో నిర్మించిన నిర్మాణం

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

గాజులరామారం, మార్చి 11 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్ శ్రీరాంనగర్ కాలనీ, ద్వారకానగర్ కమాన్ సమీపంలోని రోడ్డు ప్రమాదకరంగా మారింది. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. ఇరుకుగా ఉన్న రోడ్డులో వాహనాల తాకిడి ఎక్కువగా ఉండటంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.


స్పీడ్ బ్రేకర్లు లేని మూలమలుపు రోడ్డు


వేతన ఒప్పంద పత్రాన్ని యాజమాన్యం నుంచి అందుకుంటున్న మదన్‌గౌడ్

వేతన ఒప్పందం.. కార్మికుల హర్షం

షాపూర్‌నగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ పారిశ్రామికవాడలోని ఆర్‌ఆండ్‌డీ ఇంజనీరింగ్ పరిశ్రమ యాజమాన్యంతో చర్చించిన కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్ కార్మికులకు పెద్ద మొత్తంలో నూతన వేతన ఒప్పందాన్ని చేయించారు. ఈ సందర్భంగా షాపూర్‌నగర్‌లోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రూ.7,700ల ప్యాకేజీ, నైట్‌షిఫ్ట్ అలెవెన్స్ రూ.40, బీ-షిఫ్ట్ అలెవెన్స్ రూ.40 అదనంగా ఇప్పించడం జరుగుతుందన్నారు. దీంతో వేతనం రూ.6వేల నుంచి రూ.8వేలకు పెరిగిందని అన్నారు. అలాగే పెరిగిన అలెవెన్స్ రూ.1,380 అందిస్తారని తెలిపారు. పెద్దఎత్తున వేతన ఒప్పందం చేసినందుకుగాను మదన్‌గౌడ్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ సుమిత్‌సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్, కె.రాంబాబు, టి. దేవేందర్‌సింగ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


దేవేందర్‌నగర్ చౌరస్తాలో గుంతలమయంగా రోడ్డు

రహదారిపై గుంతలకు మరమ్మతులు చేయాలి

గాజులరామారం, మార్చి 11(ఆంధ్రజ్యోతి): దేవేందర్‌నగర్ చౌరస్తా వద్ద రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు కుత్బుల్లాపూర్ తహశీల్దార్ కార్యాలయం కూడా దేవేందర్‌నగర్‌లో ఉండటం, కార్యాలయానికి వచ్చే వాహనదారులు అనేకసార్లు ప్రమాదాల బారిన పడ్డారని స్థానికులు అంటున్నారు. అధికారులు స్పందించి తక్షణమే గుంతలకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

వేసవిలో చల్లగా

- ఏసీల కన్నా ఎయిర్‌కూలర్లే మిన్న
- మధ్యతరగతికి అందుబాటులో కూలర్లు



షాపూర్‌నగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ఎండలు మండుతున్నాయి. వేడి, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వేసవి వేడిని అధిగమించేందుకు ప్రజలు ఎయిర్‌కూలర్లు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రజలు వారి స్తోమతకు తగినవిధంగా చల్లదనాన్నిచ్చే ఎయిర్‌కూలర్లు, ఏసీలు కొనుగోలు చేసేందుకు షాపుల వద్ద బారులు తీరుతున్నారు. పేద, మధ్యతరగతి వారు ఎయిర్‌కూలర్లపై ఆసక్తి చూపుతున్నారు. కొనుగోలుదారుల అభిరుచి మేరకు వివిధ సైజులు, సరసమైన ధరలకు విక్రయిస్తూ వ్యాపారులు జోరుగా అమ్మకాలు జరుపుతున్నారు.

ఏవిధంగా అమర్చాలి?

సైజును బట్టి రూమ్‌కు సరిపడ వద్ద తిలో ఎయిర్‌కూలర్లను అమర్చుకొంటే స్వచ్ఛమైన గాలి, చల్లదనాన్ని అందిస్తుంది. గదిలోకి గాలి వస్తూపోతుంటే ఇది బాగా పనిచేస్తాయి. కూలర్ వేడి గాలిని తీసుకొని చల్లటి గాలిని బయటికి పంపిస్తుంది. గాలి ఎక్కువగా వీచే చోట కూలర్లు బాగా పనిచేస్తాయి. సరైన వెంటిలేషన్ లేకపోతే గదిలోని తేమ బయటకు వెళ్లదు. అందుకని కిటికీ తలుపులు తీసి ఉంచితే తేమ కూడా బయటకుపోతుంది.

కూలర్ల రకాలు

ఎయిర్‌కూలర్లు ముఖ్యంగా నాలుగు రకాలుగా ఉంటాయి. వాటిలో పర్సనల్, టవర్, విండ్, డెజర్ట్ కూలర్లు ఉన్నాయి.

1. పర్సనల్ ఎయిర్‌కూలర్: ఇది చిన్న గదుల్లో అమర్చుకోవచ్చు. ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి జరుపుకోవడానికి వీలుగా ఉంటాయి.

2. టవర్ కూలర్స్: ఎక్కువ విస్తీర్ణం ప్రదేశంలో వీటిని ఉపయోగించాలి. ఇది గాలిని నిలువుగా వెదజల్లుతుంది. టవర్‌కూలర్ నుంచి శబ్దం కూడా తక్కువగా ఉంటుంది. వేడిని వీల్చుకొని, చల్లని గాలిని అందించే సూత్రంపై ఇది పనిచేస్తుంది.

3. విండ్‌కూలర్స్: కిటికీ దగ్గర అమర్చాలి. అందువల్ల గదిలో దీనికి ప్రత్యేక స్థలం కేటాయించవసరం లేదు.

4. డెజర్ట్ కూలర్స్: ఉష్ణోగ్రత అధికంగా ఉండే గదిలో, తేమ శాతం తక్కువగా ఉండే ప్రాంతాల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసినవి డెజర్ట్‌కూలర్లు. నీటి నుంచి వేడిని తీసుకొని చల్లదనాన్ని ఇస్తుంది.


రోడ్డుపై ఉన్న చెత్త కుప్పలు

చెత్త కుప్పలను తొలగించాలి

కుత్బుల్లాపూర్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని డీ నగర్ నుంచి ద్వారకానగర్ వెళ్లే నాలా బ్రిడ్జి వద్ద చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. స్వచ్ఛ ఆటోలు కాలనీలకు సక్రమంగా రాకపోవడంతో ప్రజలు బయట పడేస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. చెత్తకుప్పలతో దుర్వాసన వెదజల్లుతోందని, దోమలు వ్యాపిస్తున్నాయని పలువురు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి చెత్త కుప్పలను తొలగించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు మధ్యలో నాటిన మొక్కలను పరిరక్షించాలి

షాపూర్‌నగర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): సూరారం నుంచి షాపూర్‌నగర్ ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో నాటిన మొక్కలు ఎండలు పెరగడంతో నీరు పోసేవారు లేక ఎండిపోతున్నాయి. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటిన అధికారులు వాటిని పరిరక్షించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ మొక్కలకు నీరు పోసేలా చర్యలు తీసుకుని, వాటిని కాపాడాలని గాజులరామారం సర్కిల్ ఉపకమిషనర్‌కు స్థానికులు వినతిపత్రం అందజేశారు.


డీసీకి వినతి పత్రం అందిస్తున్న స్థానికుడు


టీస్టాల్ యజమానికి జరిమానా రశీదును అందజేస్తున్న కమిషనర్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డి

పేట్‌బషీరాబాద్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొంపల్లి పురపాలకసంఘం కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పురపాలక సంఘం పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా టీ స్టాల్స్ వద్ద పడి ఉన్న గ్లాసులు, చెత్తను గమనించిన ఆయన వారితో మాట్లాడి స్టాల్స్ వద్ద చెత్త బుట్టలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం రెండు టీస్టాల్‌కు ఐదు వందల చొప్పున వెయ్యి రూపాయల జరిమానాను విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దరిచేరవని, ఎక్కడ పడితే అక్కడ చెత్తవేయవద్దని సూచించారు. పరిశుభ్రత పాటించని దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీ స్టాల్ నిర్వాహకుడికి ఆయన స్వయంగా జరిమానా రశీదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో..

కొంపల్లి పట్టణంలో నిర్మిస్తోంచే లైబ్రరీని మంగళవారం కమిషనర్ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో లక్ష రూపాయలు చొప్పున నాలుగు లక్షల దరావత్తును చెల్లించి నలుగురు పాల్గొన్నారు.


పత్రాలను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్

ఎల్ఆర్ఎస్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

దుండిగల్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీలోని ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ను మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్‌తో కలిసి దుండిగల్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చి 31వరకు ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేసుకునే వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీ ఇస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ కట్టేందుకు వచ్చినవారి సమస్యలను పరిష్కరించి పన్ను కట్టేవిధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మయ్య, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

మనోభావాలు దెబ్బతీస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

కుత్బుల్లాపూర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన వారిని కఠినంగా శిక్షించాలని కుత్బుల్లాపూర్ డివిజన్ బీజేపీ నాయకుడు శ్రీధర్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ శివాలయంలో చొరబడి విలువైన వస్తువులను దొంగిలించి, శివలింగంపై కాళ్లు పెట్టడం అమానుషం అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటే సంఘటనలు పునరావృతం కావన్నారు.


శ్రీధర్

ద్విచక్ర వాహన దొంగల అరెస్టు

● ఆరు బైక్‌ల స్వాధీనం

మియాపూర్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న యువకుడితో పాటు ఇద్దరు బాలురను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం.. నిజాంపేట బండారి లేఅవుట్‌కు చెందిన హిమాన్షు, ఇదే ప్రాంతానికి చెందిన ఇద్దరు బాలురతో కలిసి బైక్ చోరీలకు పాల్పడుతున్నారు. ఇదే క్రమంలో వీరు మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాదవనగర్ కాలనీలో నర్సింహాగౌడ్ ఇంటి ముందు పార్కు చేసిన రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనాన్ని దొంగిలించారు. పార్కు చేసిన వాహనం కనిపించకపోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు. ఏసీపీ శ్రీనివాస్ ఆదేశాలతో సీఐ క్రాంతికుమార్ పర్యవేక్షణలో డీఐ రమేష్‌నాయుడు బృందం దర్యాప్తు ముమ్మరం చేసింది. హిమాన్షు అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించడంతో ఇద్దరు మైనర్లను కూడా అరెస్టు చేశారు. ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు. వీరిపై గతంలో ఆరోపణలు, బాచుపల్లి, కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. అరెస్టయిన హోమ్‌లో కౌన్సెలింగ్ తీసుకున్న వీరు మళ్లీ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయ చోరీ కేసు..12 గంటల్లో ఛేదించిన పోలీసులు

పేట్‌బషీరాబాద్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ఆలయంలో చోరీకి పాల్పడిన కేసులోని దొంగలను 12 గంటల్లోనే బాలానగర్ ఎస్ఓటీ, జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు. ఆలయంలో దొంగిలించిన పాత్రలు స్వాధీనం చేసుకున్న పోలీసులు వారిని రిమాండ్‌కు తరలించారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని డీసీపీ కార్యాలయంలో డీసీపీ సురేష్‌కుమార్, ఏసీపీ హన్మంతరావు నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వివరించారు. ఏ-1గా లంగర్‌హౌజ్ నివాసితుడు, ఏ-2 టోలీచౌకి నివాసితుడు. వీరిద్దరూ టోలీచౌకి నుంచి ర్యాపిడో ఆటోలో గాంధీనగర్‌కు వచ్చారు. వీరు గంజాయికి బానిసలు కావడంతో ఆ మత్తులో గాంధీనగర్‌లోని శ్రీరామలింగేశ్వర ఆంజనేయస్వామి దేవాలయం ప్రహరీ దూకి లోపలికి ప్రవేశించారు. అనంతరం తాళం పగులగొట్టి రూ.95వేల విలువ చేసే నాగపడగ, హారతి పళ్లెం, అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహం, సీఠారి పాత్ర, పూజ సామగ్రిని దొంగిలించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ జీడిమెట్ల పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు అత్యాధునిక టెక్నాలజీతో పలు ప్రాంతాల్లో 70 సీసీ కెమెరాలను శోధించి వారిని టోలీచౌకి వద్ద పట్టుకున్నారు. తమదైన శైలిలో విచారించగా వారు నేరాన్ని అంగీకరించారు. దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఏ-1 నిందితుడిపై గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో రెండు హత్య కేసులు ఉన్నాయని డీసీపీ తెలిపారు. కేసును ఛేదించడంలో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కనకయ్య, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ శ్యాంబాబు, రాజశేఖర్, రవినాయక్‌లు కీలక పాత్ర పోషించారని, వీరికి రివార్డ్‌ను అందజేస్తామని డీసీపీ తెలిపారు.


నిందితుల వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ సురేష్‌కుమార్

పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం.. భయాందోళనలో స్థానికులు

పేట్‌బషీరాబాద్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ ట్రేలు తయారు చేసే కంపెనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. జీడిమెట్ల సుభాష్‌నగర్‌లోని లిజా అండ్ లియో పాలీమర్స్ కంపెనీలోని ఖాళీ ప్రదేశంలో ఉంచిన ప్లాస్టిక్ ట్రేలకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. పెద్దఎత్తున మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికులు జీడిమెట్ల పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది గంట సేపు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఈ సంఘటన జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


కాలి బూడిదవుతున్న ట్రేలు


మంటలను అదుపులోకి తెస్తున్న ఫైర్ సిబ్బంది